దుర్గామాత విగ్రహాలను నిమజ్జనోత్సవానికి తరలిస్తున్న దృశ్యం

దుర్గాదేవి నిమజ్జనోత్సవం

గురువారం రాత్రి వరకు సాగిన విగ్రహాల సందడి

హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త

నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవీశరన్న నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలు భారీ వాహనాల్లో ఎన్టీఆర్ మార్గ్ వద్దకు చేరకున్నాయి. బుధవారం ఉదయం నుంచి ప్రారంభమైన నిమజ్జనం గురువారం రాత్రి వరకు కొనసాగింది. నగరం నలుమూలల నుంచి తరలిన వందలాది దుర్గామాత విగ్రహాలను హుస్సేన్‌సాగర్లో నిమజ్జనం చేశారు. నగరంలోని చాలా ప్రాంతాల నుంచి అర్ధరాత్రి తర్వాత విగ్రహాలను నిమజ్జనం కోసం తీసుకురావడంతో ఉదయం పెద్ద సంఖ్యలో విగ్రహాలు సాగరంవైపు కదిలాయి. దీంతో హుస్సేన్ సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం కూడా నిమజ్జన సందడి కొనసాగింది. నిమజ్జనోత్సవం నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

నిమజ్జనోత్సవంలో మందుబాబుల పాడు పని..

నిమజ్జనోత్సవం సందర్భంగా మందు బాబులు మాత్రం వెనక్కి తగ్గలేదు. ఉత్సవాల్లో చాలా చోట్ల మద్యం సేవించారు. అయితే అదేదో గుట్టు చప్పుడు కాకుండా కాదు..అందరి ముందు పబ్లిక్ గానే నిమజ్జనానికి తరలిస్తున్న వాహనాలపైనే కూర్చొని మద్యం తాగారు. ఇవి చూసిన భక్తులు ముక్కున వేలేసుకున్నారు. సర్వవిజ్ఞాలు తొలగించి అందర్ని చల్లగా చూడాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి ఎంతో నిష్టతోపాల్గొనవలసిన నిమజ్జనం కార్యక్రమంలో ఇలా మద్యం సేవించడం ఏంటని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్‌గానే రోడ్ల మీద బీర్ బాటిల్ చేతిలో పట్టుకొని మద్యం సేవిస్తూ జనాల్లో తిరుగుతుండడంతో అక్కడే ఉన్న మహిళలు పిల్లలు కాస్త ఇబ్బందికి గురైన సంఘటనలు జరిగాయి.

పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి.. హాజరైన జాయింట్ కమిషనర్(ఎన్నికలు) దయమంతి, జిహెచ్ఎంసి డిఎంసి తిప్పర్తియాదయ్య

చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త:

పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జాయింట్ కమిషనర్ (ఎన్నికలు) మంగతాయారు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్(సర్కిల్-15) డాక్టర్ తిప్పర్తి యాదయ్య వివరించారు. గురువారం విక్టోరియా ప్లేగ్రౌండ్‌తో పాటు ఏవీకళాశాలలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టేకార్యక్రమాన్ని ప్రారంభించారు మాజీ కార్పొరేటర్ వాజీద్‌హుస్సేన్, ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ రమేశ్‌రామ్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకట స్వామిగౌడ్, బిఆర్ఎస్ నేతలు ఎర్రం శ్రీనివాస్ గుప్త, కొండపల్లి మాధవ్, ఆమ్ ఆద్మీపార్టీ నేత రాకేశ్, గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడి, బిజెపి సీనియర్ నేత రాజాగౌడ్, రామ్‌నగర్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చంద్ర మోహన్‌గౌడ్ అన్నారు.



రాజకీయ పార్టీలతో సమావేశమైన దయమంతి, తిప్పర్తి యాదయ్య

ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకత తీసుకుని రావాలనే ఉద్దేశంతో ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవీఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్దేశిస్తుందన్నారు. నియోజకవర్గం పరిధిలో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు.

వివేకానంద్ తనపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తున్న శ్రీశైలంగౌడ్

బిఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

జీడిమెట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త : బిఆర్ఎస్ అభ్యర్థి కెపి వివేకానంద్‌పై సూరారం పోలీస్ స్టేషన్‌లో గురువారం మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సూరారం పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక టీవి ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్‌లో గెలుపు ఎవరి ? అనే కార్యక్రమంలో ప్రజా సమస్యలు లేవనెత్తితే తనపై బిఆర్ఎస్ అభ్యర్థి కెపి వివేకానంద దాడి చేశారని అన్నారు. ఓడిపోతాననే భయంతోనే ముందస్తు పథకం ప్రకారం దాడి చేశాడని, టీవి డిబేట్‌లో ప్రజలు, అధికారులు, కార్యకర్తలు, నాయకులు అందరూ చూస్తుండగానే నా చెయ్యి విరిచి, నా గొంతు నొక్కి నన్ను చంపే ప్రయత్నం చేశారని అన్నారు. బందోబస్త్ పెట్టామని పోలీసులకు ముందే చెప్పినా పట్టించుకోలేదని, పోలీసులు బిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజలే ఇటువంటి రౌడీకి తగిన బుద్ధి చెప్తారన్నారు. బిజెపి కార్యకర్తలు, అభిమానులు ఎవ్వరూ సహనం కల్పోవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. కాగా శ్రీశైలంగౌడ్ పోలీస్ స్టేషన్‌కు రావడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారికి మద్దతుగా నిలిచారు.

టిఎస్ సెట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

తార్నాక, అక్టోబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ ఎలిజబిలిటి టెస్ట్(టిఎస్..సెట్)2023 పరీక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని సెట్ కార్యదర్శి ఆచార్య మురళీ కృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నెల 28,29 తేదీల్లో జరుగనున్న పరీక్షకు అన్ని సన్నాహాలు పూర్తి అయ్యాయని వివరించారు. మూడు రోజుల పాటు జరిగే పరీక్షలు రోజుకు రెండు సెషన్లలో జరుగుతాయని వెల్లడించారు. ఉదయం సెషన్‌లో 9 గంటల నుంచి 12 గంటల వరకు...మధ్యాహ్నం సెషన్‌లో 2 గంటల నుంచి 5 గంటలవరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 40800 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు చెప్పారు. అదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, బహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, కర్నూల్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు టిఎస్...సెట్ పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.

స్కూల్ బస్ ఢీకొని మహిళ మృతి

కంటోన్మెంట్,అక్టోబర్ 26 ప్రభాతవార్త: ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఆయా మృతి చెందిన సంఘటన కార్కాన పోలీసస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ విద్యా సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం పోతారం గ్రామానికి చెందిన కుమ్మరి జ్యోతి(43), ఓల్డ్ బోయిన్‌పల్లిలోని హస్మత్ పేట్‌లో నివాసం ఉంటుంది. 10 సంవత్సరాల నుంచి జ్యోతి పల్లవి మోడల్ స్కూల్‌లో ఆయాగా, స్కూల్ బస్ క్లీనర్‌గా పనిచేస్తుంది. గురువారం పాఠశాల మైదానంలో స్కూల్‌బస్‌ను బయటకు తీసుకెళ్తున్న క్రమంలో ఆయాను ఢీ కొనడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. దసరా సెలవులు రావడంతో స్కూల్ బస్ బ్రేక్‌లు పడకపోవడంతో అదుపుతప్పి జ్యోతికి ఢీకొట్టిందని స్థానికులు, వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతురాలు జ్యోతికి భర్త యాదగిరి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. జ్యోతి భర్త ఫిర్యాదు మేరకు కార్కాన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇథనాల్ కంపెనీని తక్షణమే మూసివేయాలి

తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్

సైఫాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:

మానవజాతి మనుగడకే ప్రమాదం తెస్తున్న జూరాల ఆర్గానిక్ ఫార్మ, ఆగ్రో ఇండస్ట్రీకి చెందిన ఇథనాల్ కంపెనీని తక్షణమే మూసివేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 22న ఎక్లాస్‌పూర్, చిత్తనూర్, జిన్నారం గ్రామ ప్రజలు శాంతియుతంగా చేస్తున్న ధర్నాపై ప్రభుత్వం, పోలీసులు, ఇథనాల్ కంపెనీ యాజమాన్యంతో కలిసి చేసిన హింసాత్మక ఘటనలకు వీరే బాధ్యత వహించాలని సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణ రావు తదితరులు మాట్లాడుతూ ధర్నా సందర్భంగా పోలీసులు చేసిన లాఠీచార్జిలో గాయపడ్డ గ్రామస్తులకు రక్షణ సహాయం కింద ఒక లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, ఇథనాల్ వ్యతిరేక పోరాటాన్ని నిర్వీర్యం చేయడం కోసం పోలీసులు కొనసాగిస్తున్న అత్యుత్సాహ దాడిని అక్రమ కేసులను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

హైదరాబాద్ వార్త



లెక్క మించితే చేటే..!

- ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చు పక్కాగా ఉండాల్సిందే
- రూ.40లక్షలకు మించొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల రోజువారీగా చేసే ఖర్చు వివరాలు పక్కాగా నమోదు చేయాలని భారత ఎన్నికల సంఘం ప్రణాళిక రూపొందించింది. ప్రతి అభ్యర్థి రూ.40 లక్షలకు మించి వ్యయంచేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రోజువారీ ఖర్చు వివరాల సేకరణపై వ్యయ పరిశీలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. అభ్యర్థులు నామినేషన్ క్రతువు దగ్గరి నుంచి ప్రచారం పూర్తయ్యే వరకు చేసే ప్రతి పనికి అయ్యే ధరల వివరాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ధరలు వేర్వేరుగా ఉన్నాయి. నిర్ణీత ఖర్చుకంటే ఒక్క రూపాయి పెరిగినా సంబంధిత అభ్యర్థిపై చర్యలు తీసుకునేలా ఎన్నికల సంఘం ప్రణాళిక రూపొందించింది.

నిరంతరం నిఘా...

గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 నియోజకవర్గాల్లో అభ్యర్థులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. వీరు చేసే ఖర్చుపై వ్యయ పరిశీలకులు నిరంతరం నిఘా పెడుతున్నారు. వ్యయ పరిశీలన బృందం ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలను రెండు రోజులకోసారి సమర్పించాలని,లేకుంటే నోటీసులు అందించేలా ప్రణాళిక రూపొందించారు. అభ్యర్థులు వారి ప్రచార సమయంలో ఖర్చుకు సంబంధించి లెక్కలను సక్రమంగా నిర్వహించాలని, లేకుంటే చర్యలు తప్పవని వ్యయ పరిశీలకులు ఆదేశాలు జారీ చేశారు.

మద్యం పంపిణీ చేస్తే...

ఎన్నికల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి మద్యం పంపిణీ చేస్తుంటారు. పోలీసులు, అధికారుల తనిఖీల్లో అనుమతి లేకుండా పరిమితికి మించి మద్యం నిల్వ ఉంచుకున్నా, విక్రయించినా ఓటర్లకు పంపిణి చేసినా కేసు నమోదు చేస్తారు. ఓటర్లకు సారా, కల్లు, మద్యం, ఇతర మత్తు పదార్థాలు ఏవి ఇచ్చినా నేరమే అవుతుంది. పట్టుబడిన సారా, మద్యాన్ని బట్టి ఎక్సైజ్ చట్టం 1968 సెక్షన్ 34(ఎ) ప్రకారం ఆరు నెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్ష పడుతుంది. రూ.5వేల నుంచి రూ.20వేల వరకు జరిమనా విధిస్తారు.

ఓటర్లకు డబ్బులు,కానుకలు పంచితే...

ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు ఓట్లను నోట్లతో కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తారు. ఓటర్లకు డబ్బులను పంపిణీచేసేటప్పుడు పట్టుబడితే ఐసీపీ 171(ఇ) ప్రకారం ఏడాది జైలుశిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ప్రజా ప్రతినిత్యం చట్టం ప్రకారం శిక్షలు అమలు చేస్తారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఆకర్షించడానికి కానుకలు అందించినా నేరమే. మహిళలకు చీరలు, గృహోపకరణాలు ఇవ్వడం, యువకులకు క్రీడా కిట్లు, సెల్‌ఫోన్లు ఇలా ఏవిఇచ్చినా ఐపీసీ 171(ఈ) ప్రకారం ఏడాది జైలుశిక్షతోపాటు జరిమానా విధిస్తారు.

దొంగ ఓట్లు వేస్తే అంతే...

ఎన్నికల్లో ఒకరి ఓటు మరొకరు వేస్తుంటారు. ఇలాంటి వాటినే దొంగ ఓట్లు అంటారు. తర్వాత వచ్చిన అసలు ఓటరు తన ఓటు ఎవరో వేశారని తెలిసి అవాక్కవుతారు. ఇలా దొంగ ఓట్లు వేయించినా, వేసినా చట్టప్రకారం నేరం. ఐసీపీ 171(ఎఫ్) ప్రకారం ఏడాది జైలుతోపాటు జరిమానా విధిస్తారు. అలాగే విద్వేషపూరిత ప్రసంగాలు చేయరాదు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచేలా విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తే వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్‌పి యాక్ట్) 125 నిబంధన ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుంది. రెండూ విధించవచ్చు. ఎవరూ మతాలు, వర్గాలను కించపరిచేలా మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడొద్దు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి తలసాని

సికింద్రాబాద్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని గొల్ల కొమురయ్య కాలనీ, గాంధీనగర్, బర్కల్‌బస్తీ, రామస్వామి కాంపౌండ్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు, కార్యాకర్తలు డప్పుచప్పుళ్లతో తలసానికి ఘన స్వాగతం పలికారు. ప్రచారం సందర్భంగా ఆయనకు ఇంటింటా మహిళలు మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అనన మా ఓట్లు మీకే అంటు హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యాక్రమాలు యదావిధిగా కొనసాగుతాయని చెప్పారు. ఈసారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, మరో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గం 2014కు ముందు ఎలా ఉండేది... ఇప్పుడు ఎలా ఉందో కండ్ల ముందు కనిపిస్తుందని, అభివృద్ధి అంగు జరిగిందంటే అది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే జరిగిందని చెప్పారు. గతంలో నియోజకవర్గంలో ఎక్కడా సరైన రోడ్లు లేక, రోడ్లపైనే మురుగునీరు పారుతూ దుర్భరమైన పరిస్థితులు ఉండేవని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఎంతో అభివృద్ధి చేశామని, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అన్ని సౌకర్యాలతో కట్టించిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బన్సీలాల్‌పేట్‌లోని బండమైసమ్మనగర్, పొట్టి శ్రీరాములు నగర్, సీసీనగర్ తదితర ప్రాంతాల్లో నూతనంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రామస్వామి కాంపౌండ్ వాసులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉండాలన్నారు.

ఓట్లువేసి గెలిపించాలని కోరుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిక...

బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని గాంధీనగర్‌కు చెందిన పలువురు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం వారికి మంత్రి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హమాలీ బస్తీలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద బోనాల సమర్పణ కార్యాక్రమంలో మంత్రి తలసాని పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.

ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ అధ్యక్షుడు వెంకటే షన్ రాజు, పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, ప్రేమ్, అరుణ్‌గౌడ్, మహేష్, అబ్బాస్, రజాక్, ఫహీం, కృష్ణ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అధికారులు బిజీ.. ఆక్రమణల్లో కబ్జాదారులు బిజీబిజీ...

శేరిలింగంపల్లిలో రాత్రికి రాత్రే పరాధీనమవుతున్న ప్రభుత్వ స్థలాలు

గచ్చిబౌలి, అక్టోబరు 26 ప్రభాతవార్త

ఒకవైపు ఎన్నికలకోడ్...అధికార యంత్రాంగం మొత్తం ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నారు. ఇంతకంటే మంచి తరుణం దొరకదనుకున్న కబ్జాదారులు శేరిలింగంపల్లిలో చెలరేగిపోతున్నారు. కంటికి కనిపించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేయ్ అన్న చందంగా శేరిలింగంపల్లి మండల పరిధిలో ఎక్కడచూసినా ఆక్రమణలే దర్శనమిస్తున్నాయి. ఏన్నో ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు ప్రయత్నించి విఫలమైన కబ్జాదారులు నేడు సందెట్లో సడేమియాగా కబ్జాలను పరిపూర్ణం చేసుకుంటున్నారు. హైటెక్ మండలంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో గజం స్థలం అక్షరాల లక్షన్నర పైమాటే. పెరిగిన భూముల ధరలతో అక్రమార్కుల చూపు ప్రభుత్వ స్థలాలమీద పడింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్థానిక శేరిలింగంపల్లి రెవన్యూ యంత్రాంగం మొత్తం కొత్తవారు రావడం, అధికార యంత్రాంగం ఎన్నికల విధులతో బిజీగా ఉండడంతో కబ్జాదారులు యధేచ్ఛగా ఆక్రమణలకు తెరలేపుతున్నారు. కబ్జాదారుల దూకుడుతో రాత్రికి రాత్రే కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు పరాధీనం అవుతున్నాయి. గతంలో రెవన్యూ అధికారులు కబ్జాలను అడ్డుకొని, నిర్మాణాలను కూల్చివేసిన భూముల్లో సైతం నేడు నిర్మాణాలు వెలుస్తున్నాయి. కబ్జాదారులు యదేచ్ఛగా అక్రమణ పర్వం కొనసాగిస్తున్నా అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మీన మేషాలు లెక్కించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పలు ప్రాంతాల్లో కబ్జాలపై స్థానికులు పిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంతో అధికారుల ప్రోత్సాహంతోనే కబ్జాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

-గోపన్‌పల్లి సర్వేనెంబరు 74లోని గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాల వెనుక కొందరు కబ్జాదారులు వాటాలు వేసుకొని ప్రభుత్వస్థలాలను అక్రమించుకుంటుండడం విశేషం. ఇక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలను గత సంవత్సరం క్రితం రెవెన్యూ అధికారులు కూల్చివేయగా, నేడు అదే స్థలాల్లో నిర్మాణాలు చేపట్టి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు.

-ఖాజాగూడ సర్వే నెంబరు 40లో చిత్రపురి కాలనీకి వెళ్లేదారిలో ప్రధాన రహదారికి ఆనుకొని దాదాపు 1200 గజాల స్థలాన్ని కబ్జాదారులు అక్రమిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి గతంలో సైతం ఈ భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నించగా, నాటి రెవెన్యూ అధికారులు అడ్డుకొని, కబ్జాదారుల మీద రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టారు. కాగా ప్రస్తుతం ఓ అధికార పార్టీ నాయకుడి అండదండలతో కబ్జాదారులు మరోమారు సదరు స్థలాన్ని ఆక్రమించేందుకు పనులు చేపడుతున్నారు.

-ఖాజాగూడ సర్వే నెంబరు 28లోని లేక్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఓ కబ్జాదారుడు ఆక్రమించి తాత్కాలిక షెడ్లను నిర్మించి, వాణిజ్య సముదాయం ఏర్పాటు చేశాడు. నెలరోజులక్రితం సదరు నిర్మాణాలను తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులను కబ్జాదారులు అడ్డుకోవడంతో చేసేది లేక తిరుగుముఖం పట్టారు. దీంతో కబ్జాదారులు మరింతగా విస్తరించగా, అధికారులు మాత్రం సదరు నిర్మాణాల మీద చర్యలు తీసుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు.

-రాయదుర్గం సర్వే నెంబరు 5/3లో ఉన్న నంది హిల్స్ వివాదాస్పద భూముల్లో భారీ బహుళ అంతస్థుల నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యాయి. శేరిలింగంపల్లి ప్రస్తుత తాహశీల్దార్ వచ్చిన వెంటనే సదరు నిర్మాణాల మీద ఉక్కుపాదం మోపి, నిర్మాణాలను పాక్షికంగా కూల్చివేయడంతోపాటు పనులను అడ్డుకున్నారు. కాగా ఈ నిర్మాణాలు నేడు తిరిగి ప్రారంభమై పనులు పూర్తి చేసుకుంటున్నాయి. కబ్జాదారులతో రెవెన్యూ అధికారుల లోపాయికారి ఒప్పందం కారణంగానే ఈ నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యాయనే ప్రచారం స్థానికంగా సాగుతుంది.

-ఖాజాగూడ సర్వే నెంబరు 27లో ఉన్న ప్రభుత్వ స్థలంపై కన్నేసిన ఓ అధికార పార్టీ నాయకుడు జెసిబితో స్థలాన్ని చదును చేసి బేస్‌మెంట్ నిర్మాణం చేపట్టాడు. గతంలో సైతం సదరు నాయకుడు ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టగా, నాటి అధికారులు అడ్డుకొని కూల్చివేశారు. ప్రస్తుతం ఆ నాయకుడు పైరవీలు చేసి అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి, కబ్జాను పరిపూర్ణం చేసుకునేందుకు పనులు చేపట్టడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి శేరిలింగంపల్లి మండల పరిధిలో అక్రమణకు గురవుతున్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఖాజాగూడలో ప్రభుత్వ స్థలం ఆక్రమణ కోసం కొనసాగుతున్న పనులు

గౌలిదొడ్డి ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే వెలుస్తున్న నిర్మాణాలు

అలియాబాద్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్‌కుమార్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం

చార్మినార్, అక్టోబరు 26 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిపాటి రాజేష్‌కుమార్(రాహుల్) అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని అలియాబాద్ ప్రాంతంలో రాజేష్‌కుమార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ముజాహిద్‌హుస్సేన్, టి.చంద్రశేఖర్, జబ్బార్,జుబేర్, భానుచందర్, యాదవ్, సుమన్, హరిబాబు, మాజిద్, రహీం ఉన్నీషా, మెహరాజ్ బేగంతో పాటు పలువురు పాదయాత్రలో పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన శ్రీశైలంగౌడ్‌ను పరామర్శించిన వడ్డేపల్లి

మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలో జరిగిన ఎన్‌టీవీ డిబేట్‌లో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కెపి వివేకానంద బిజెపిఅభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై భౌతికంగా దాడి చేశారు. దాడిలో గాయపడిన కూన శ్రీశైలంగౌడ్‌ని గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఈ రకంగా భౌతిక దాడులకు దిగడం మంచిదికాదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఇలాంటి దాడులకు దిగబడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్తారని వడ్డేపల్లి పేర్కొన్నారు.

అరికెపూడి గాంధీ గెలుపునకు కృషి చేయాలి

మహిళా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అరికెపూడి గాంధీ విజయానికి మహిళలు కృషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కార్పొరేటర్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పరితపించే నాయకులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవడానికి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో వందకోట్లకు పైగా నిధులతో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వరదకాలువ, కమ్యూనిటీహాల్ వంటి మౌలిక వసతులు కల్పించుకున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, పాండుగౌడ్, రాజ్యలక్ష్మి, మధులత, స్వరూపా, లావణ్య, మంజుల, పుట్టందేవి, స్వరూపా, స్వప్న,వరలక్ష్మి, రేణుక, సురేఖ, నస్రీన్, సావిత్రి, అంజలి, దేవి, కృష్ణవేణి, వల్లి రమణ, లక్షి , వనజ, నిర్మలమ్మ, యస్మిన్, మహమూద్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళలు కృషి

టిపిసిసి అధికార ప్రతినిధి సత్యంశ్రీరంగం

సమావేశంలో పాల్గొన్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళలు కలిసికట్టుగా పనిచేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం పిలుపునిచ్చారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం టిపిసిసి అధికార ప్రతినిధి, పిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం కార్యాలయంలో మహిళా బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ నాయకురాలు అంజలిగౌడ్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం శాలువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఆటిజంపై ప్రతిఒక్కరికి అవగాహన అవసరం

నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి

హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:

మాట్లాడుతున్న డాక్టర్ ఉషారాణి, నబత్ లఖానీ తదితరులు

ఆటిజంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.ఉషారాణి అన్నారు. ఈమేరకు గురువారం మార్వ్లం-రెసోనేటింగ్ రెసిలెన్స్‌ల ఆధ్వర్యంలో అక్టో బర్ 29న శిల్పకళావేదికలో ఏర్పాటుచేసే "స్పెక్ట్రమ్ స్పార్కిల్"అనే కార్యక్రమం ద్వారా ఆటిజంతో జీవి స్తున్న కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్ల ను కళ్లకు కట్టేలా రూపొందించిన షార్ట్‌ఫిలిం గుంజా యిష్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటిజంపై చిన్నారుల తల్లి దండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పుట్టి నప్పుటినుంచి వారిలో వచ్చే మార్పులను ఎప్పటి కప్పుడు గమనిస్తే దీని లక్షణాలు తెలిసిపోతాయని తద్వారా వారికి చికిత్స అందించి మెరుగైన స్థితికి తీసుకురావచ్చునన్నారు. ఆటిజంపై చాలామందికి అవగాహన లేదని దీనిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులు అభినందించారు. మార్వ్లం వ్యవస్థాపకులు నబత్‌లఖానీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఆటిజంపై అవగాహన కల్పిం చడంతోపాటు సమగ్ర విద్య, ఉపాధి, భవిష్యత్‌పై ప్రత్యేక నిపుణుల ప్యానెల్ చర్చఉంటుందన్నారు. దీంట్లో బాధిత చిన్నారుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు ఆటిజంపై ప్రఖ్యాత నిపుణుల బృందం విలువైన సమాచారం అందించడంతోపాటు పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి సలహాలు,సూచనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మిన్‌హజ్ జాఫర్‌నా సిరాబడి, సైకాలజిస్ట్ డాక్టర్ జయంతి సుందర్‌రాజన్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ బిక్ష పెట్టిన ఎమ్మెల్యేపైనే విమర్శలా?

కార్పొరేటర్లపై కాంగ్రెస్ నేతలు ధ్వజం

మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్, అక్టోబరు 26 ప్రభాతవార్త : రాజకీయ బిక్ష పెట్టిన కార్పొరేటర్లు కష్టకాలంలో అండగా ఉండకపోగా విమర్శలు చేయడం సహించరానిదని కాంగ్రెస్ నేతలు స్పష్టంచేశారు. శుక్రవారం వెంకటాపురంలో సీనియర్ నేతలు అశోక్‌రెడ్డి, సంజీవ్ కుమార్, రఘునాథ్, బిఎన్ రమేష్, బాలక్రిష్ణారెడ్డి తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. గురువారం అల్వాల్‌లో బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై స్వార్థం కోసం పార్టీని వీడారని విమర్శలు చేయడం జరిగింది. ఈవిషయమై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. బొల్లారంకు చెందిన అనీల్‌కిషోర్ భార్యకు రెండు సార్లు కార్పొరేటర్‌గా ఎమ్మెల్యే అవకాశం కల్పించిన విషయాన్ని మరిచి పోయారని నేతలు పేర్కొన్నారు. గత కార్పొరేటర్ ఎన్నికలులో సబిత అనీల్ కిషోర్ ఓడిపోయే పరిస్థితిలో మైనంపల్లి అందండలులో గెలిచిన విషయాన్ని గుండెపై చేయి వేసుకుని చెప్పాలన్నారు. స్థానికులను కాదని రెండవసారి టిక్కెట్ ఇవ్వడం ఎమ్మెల్యే చేసిన తప్పని తెలిపారు. కబ్జాలు, వసూళ్లు తప్ప కార్పొరేటర్ డివిజన్‌కు ఏమీ చేయలేదని తెలిపారు. రాజకీయ పరమైన వ్యతిరేకతతో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేపై విమర్శలు చేశారన్నారు. డివిజన్ సమాగ్రాభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని ఎమ్మెల్యే సహకారం లేదా అంటూ ప్రశ్నించారు. తనకు దక్కాల్సిన ఎమ్మెల్యే టిక్కెట్‌ను మైనంపల్లి తన్నుకుని పోయారని ఇప్పుడు గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. స్వలాభం కోసం మాత్రమే కార్పొరేటర్లు బిఆర్ఎస్‌లో కొనసాగుతున్నారనేది జగమెరిగిన సత్యమని తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లిపై మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలలో మల్లెల శివ, కృష్ణగౌడ్, సాయి కుమార్, బబిత, గాయత్రి, కవిత, జ్యోతి, శకుంతలా నాయుడు, కామేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వల్లభనేని ప్రసాద్

చట్టసభలలో దివ్యాంగులకు పోటీ చేసే అవకాశం కల్పించాలి

-సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త: చట్టసభలలో దివ్యాంగులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాసనసభ స్థానాలల్లో అన్ని రాజకీయ పార్టీలు పోటీ చేసే స్థానాలను కేటాయించాలని, రాష్ట్రంలో 20లక్షలకుపైగా జనాభా గల దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కేటాయించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందని, వికలాంగుల పరిరక్షణ చట్టం-2016 ప్రకారం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి అవకాశం కల్పించాలని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఎస్‌డి ప్రతినిధులు హబీబ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి : శాంతి సాయిజన్ శేఖర్

మాట్లాడుతున్న శాంతిసాయిజన్ శేఖర్

నాచారం,అక్టోబర్ 26 ప్రభాతవార్త: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బిఎల్ఆర్ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం డివిజన్ బూత్ కమిటీల ఏర్పాటుపై నాచారంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా 48 బూత్ లకుగాను ఒక్కో బూత్‌కు 12 నుంచి 15 మంది వరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డితో పాటు అనిబంద సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

మాధవపెద్ది సత్యం స్వరం విలక్షణం వైవిధ్యం

-విశ్రాంత అదనపు డీజీపీ గోపినాథ్‌రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త: మాధవపెద్ది సత్యం స్వరం విలక్షణం వైవిధ్యంతో కూడి ఉంటుందని విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ సిఎన్.గోపినాథ్‌రెడ్డి అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీభారతి మ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు చింతలపాటి సురేశ్ ఆధ్వర్యంలో తెలుగు సినీ నేపథ్యగాయకుడు మాధవపెద్ది సత్యం శతజయంతి వేడుకలు సంగీత భరితంగా జరిగాయి. ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాము అధ్యక్షత జరిగిన ఈ సభా కార్యక్రమానికి ముందు ముఖ్యఅతిథిగా హాజరైన గోపినాథ్‌రెడ్డి పాల్గొని సుస్వర భారతి పురస్కారాలను ఆమనీ, రావూరి మాధవి, జ్యోతిర్మయి బొమ్ములకు, శ్రీభారతి మాధవపెద్ది శతజయంతి పురస్కారాలను నటి నర్తకి సబితకు, మాధవపెద్ది కుమార్తె నాగలక్ష్మికి, పాడుతా తీయగా ఫేమ్ ప్రవీణ్‌కుమార్‌కు బహుకరించి ప్రసంగించారు. వివాహ భోజనంబు పాటతో మాధవపెద్ది సత్యం ప్రతిభ కనిపిస్తుందని, సంగీతం సాతమ వేద జనితం అని, పద్యాలు ఆలాపన చేసే గాయకులకు శ్వాసకోశము, మనస్సు, స్వరం మూడు సమపాళ్ళలో ఉండాలని చెప్పారు. నిర్వాహక సంస్థ అధినేత సత్యం క్రమం తప్పకుండా మాధవపెది సత్యం జయంతి వేడుకలను జరపడం అభినందనీయమని, ఆయన గళం మాధవపెద్ది స్వరాన్ని పోలిఉంటుందన్నారు. డాక్టర్ఎం.కె.రాము మాట్లాడుతూ పురస్కారాలు ఎంపికైన వారందరు అర్హులేనని అన్నారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, విశ్వనాథ్ మద్దిపట్ల తదితరులు పాల్గొనగా చింతలపాటి సురేశ్ స్వాగతం పలికారు. తొలుత సురేశ్ పాడిన మాధవపెదిన సత్యం పాటలు ప్రవీణ్ పాడిన పద్యంతో ఇతర గాయకులు యుగళ గీతాలు ఆకట్టుకున్నాయి.

పురస్కారాలను ప్రదానం చేస్తున్న రిటైర్డ్ అదనపు డీజీపీ గోపినాథ్‌రెడ్డి

పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తున్న శ్రీనివాస్‌రావుగౌడ్ తదితరులు

119 స్థానాల్లో జైస్వరాజ్ పార్టీ పోటీ

అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్‌రావుగౌడ్

హైదరాబాద్, అక్టోబర్ 26,ప్రభాతవార్త: పేదరిక నిర్మూలనే ప్రధాన ఎజెండాగా జైస్వరాజ్ పార్టీ రాష్ట్రంలోని 119 స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్‌రావుగౌడ్ తెలిపారు. ఈమేరకు గురువవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరపున అన్నిస్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో తొలివిడతగా 11 మంది అభ్యర్థులను ప్రకటించి పరిచయం చేశారు. పాలేరు నుంచి శ్రీనివాస్‌రావుగౌడ్, ఘన్‌పూర్ నుంచి అర్జున్, అసిఫాబాద్-తారాచందర్, హున్నాబాద్-పర్శరాములు, మంచిర్యాల-మల్లారెడ్డి, బెల్లంపెల్లి-కొమరేష్, మల్కాజ్‌గిరి-రమేష్‌గౌడ్, కంటోన్మెంట్ - వెంకటస్వామి, చొప్పదండి-బాబన్న, మానకొండూరు-దేవదాస్, సిరిసిల్ల -కోన శ్రీనివాస్‌లను ప్రకటించారు. మిగతా అభ్యర్థులను త్వరలోనే ప్రకటిస్తామని జైస్వరాజ్‌పార్టీ కలం గుర్తుపై పోటీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : లాస్య

కంటోన్మెంట్ 5వ వార్డులో పాదయాత్ర నిర్వహిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్,అక్టోబర్ 26 ప్రభాతవార్త: సిఎం కేసిఆర్ పాలనలో కంటోన్మెంట్ నియోజకవర్గం రూపు రేఖలు మారతాయని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. గురువారం 5వ వార్డులోని గాంధీ నగర్, వాల్మీకి నగర్, సంజీవయ్య నగర్, గణేష్ కాలనీ, లేపాక్షి కాలనీ, ఇంద్రపురి రైల్వే కాలనీ, సెకండ్ లక్ష్మి నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మంగళహారతులతో ప్రజలు ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత, నాయకులు పెద్దాల నర్సింహ్మ, గిరి రావ్, రాజు, రిచార్డ్ బాలమ్మ, పద్మా, మాస్టర్ పాల్గొన్నారు.

లాస్య పాదయాత్రకు హాజరు కానీ 5వ వార్డు ముఖ్య నేతలు

కంటోన్మెంట్,అక్టోబర్ 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత గురువారం 5వ వార్డులో పాదయాత్ర నిర్వహించారు. అయితే ఆ వార్డుకు సంబంధించిన బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెంట శ్రీహరి, మార్కెట్ డైరెక్టర్ బాస్కర్ ముదిరాజ్, మారెట్ మాజీ డైరెక్టర్ ఎం.షర్వీన్, బిఆర్ఎస్ నాయకులు చొల్లేటి రమేశ్, రేపాల వెంకటేశ్వర్లు, రవిలు లాస్య పాదయాత్రకు హాజరు కాలేదు. తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నర్సింహయాదవ్ ముఖ్యనేతలను కలుపుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకున్నందుకు లాస్య పాదయాత్రకు హాజరుకాలేదన్నారు. ఏది ఏమైనా బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య విజయానికి తాము పాటుపడుతామన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న ససహకారంతో దళితబంధు పొందిన కిరణ్, పెంట శ్రీహరి, షర్వీన్‌లు హాజరు కాకపోవడం సరైంది కాదని పలువురు వ్యక్తం చేశారు.

ఆదం సంతోష్‌కు ఎంప్లాయిస్ సంఘ్ సంపూర్ణ మద్దతు

అడ్డగుట్ట, అక్టోబర్ 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ విజయానికి దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మద్దతు తెలుపుతున్నామని ఎంప్లాయిస్ సంఘ్,ఎస్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్యలు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ మర్రి రాఘవయ్యను సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, ఆదం సంతోష్ విజయానికి సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామని ఆయన ప్రకటించారు.

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్‌కు మద్ధతు తెలుపుతున్న రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేత మర్రి రాఘవయ్య

కురుమ కులస్తులకు గోర్రెలు, బర్రెలు వద్దు... రాజకీయ పదవులు కావాలి

సైఫాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న శ్రీనాథ్

రాష్ట్ర జనాభాలో 8 నుంచి 10 శాతంవరకు 40 లక్షల ఉన్న కురుమ కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు పది అసెంబ్లీ సీట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం డిమాండ్ చేసింది. బిఆర్ఎస్ పార్టీ కురుమ కులస్తులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని సంఘం హెచ్చరించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు దొడ్డి శ్రీనాథ్ కురుమ, మాదారం కృష్ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ కురుమ కులస్తులకు గోర్రెలు, బర్రెలు వద్దని, ఆర్థికంగా బలంగా ఉన్నామని, తమకు రాజకీయ పదవులు కావాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న గోషామహాల్ సీటును బిఆర్ఎస్ పార్టీ బేజిని శ్రీనివాస్‌కు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ రెండు సీట్లు కేటాయించిందని, మరో రెండు సీట్లు రాజేంద్రనగర్‌తోపాటు మరొక సీటు కేటాయించాలని,బిజెపి ముషీరాబాద్‌లో బండారు విజయలక్ష్మికి, నాంపల్లిలో దేవర శ్రీనివాస్‌కు సనత్‌నగర్ చీర శ్రీకాంత్, జనగాం బేడి బీరప్పకు, వేములవాడ తుల ఉమాకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కురుమ కులస్తులు, యాదవ కులస్తులు వేర్వేరు అని, యాదవులు బిసి డి జాబితాలోని సీరియల్ నెంబరు 33లో ఉన్నారని, కురుమ కులస్తులు బిసి బి జాబితాలోని సిరియల్ నెంబరు 11 లో ఉన్నారని వారు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో యాదవులు కురుమ కులస్తులను దగ్గరకు తీసి అంతా ఒక్కటేనంటారని ఆ తరువాత వేరు చేస్తారని ఆరోపించారు. కురుమకులస్తులకు పదివేల కోట్లతో కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, అర్థసంచార జాతులైన తమకు సెమి నోబెటిక్ ట్రైబల్స్ లేదా ఎస్టీజాబితాలో చేర్చాలని, 60 సంవత్సరాలు నిండినవారికి 5 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జివొ నెంబరు 559 ప్రకారం 5 ఎకరాల స్థలాన్ని గోర్రెల పెంపకం కోసం కేటాయించాలని, పీష్ ఫడరేషన్ ఛైర్మన్ పదవి కురుమ కులస్తులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో నాయకులు పెంటప్ప, సురేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బెంగాలీ శ్రీసర్బోజననీ దుర్గామాత ఉత్సవాలు

చార్మినార్, అక్టోబరు 26 ప్రభాతవార్త : చార్మినార్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో పాతబస్తీలో నిర్వహించిన బెంగాలీ శ్రీసర్బోజననీ దుర్గామాత ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిసాయి. వారంరోజులపాటు శ్రీదుర్గామాతకు బెంగాలీలు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. దుర్గామాత విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది హిరణ్మయి, దేబ్‌నాథ్, కౌశిక్, దుత్తా, కుల్‌దీప్, పారై తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పథకం అమలు కోసం మధ్యాహ్న భోజన కార్మికులపై వత్తిడి సబబు కాదు

సైఫాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలుకోసం మధ్యాహ్న భోజన వంట కార్మికులపై అధికారులు వత్తిడి మానుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. విద్యార్థులకు పౌష్టికాహార లోపాన్ని అరికట్టేందుకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించేందుకు చేపట్టిన పథకం హర్షించదగ్గదని, ఇందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించకుండా అమలు చేయాలని చూడటం సాధ్యం కాదని యూనియన్ అధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం విధి విధానాలను రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రాగా టూల్స్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

సైఫాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థయిన ప్రాగా టూల్స్ హైదరాబాద్‌లోని కవాడిగూడ, బాలానగర్ 2 డివిజన్‌లలో 3 వేల మంది కార్మికులతో లాభాల బాటలో నడుస్తున్న తరుణంలో సరళీకృత ఆర్థిక విధానాలకు అనుకూలంగా ప్రాగాటూల్స్‌ను బెంగళూరు బేస్‌గా ఉన్న హెచ్ఎంటి మిషన్ టూల్స్‌లో నాటి కేంద్రప్రభుత్వం విలీనం చేసింది. హెచ్ఎంటి సంస్థలో ఒక డివిజన్‌గా ఉన్న ప్రాగాటూల్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు 5 నెలలుగా చెల్లించాల్సిన వేతనాలు తక్షణమే చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. పదవీ విరమణ చేసిన కార్మికులకు 5 సంవత్సరాల నుంచి పిఎఫ్, గ్రాడ్యూటి రాక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ విచారం వ్యక్తం చేశారు. అటు హెచ్ఎంటి యాజమాన్యం కాని, ఇటు పిఎఫ్‌చెల్లింపులకు బాధ్యులైన అధికారులు కార్మికుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదని, ఇందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానిగా నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తరువాత హిందూస్తాన్ కేబుల్స్, హెచ్ఎంటి బేరింగ్స్, హెచ్ఎంటి ట్రాక్టర్స్ నిర్ధాక్షణ్యం మూసివేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. నేడు ప్రాగా టూల్స్‌ను కూడా ఆదే దారిలో తీసుకుపోవడానికి కేంద్రం చేస్తున్న కుట్రలను తక్షణమే ఆపాలని, ప్రాగా టూల్స్‌ను ఆర్థికంగా అదుకోవడానికి వెంటనే కేంద్రం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా శ్రీదుర్గామాత చౌకీ పూజ

దుర్గామాత పూజలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

చార్మినార్, అక్టోబరు 26 ప్రభాతవార్త : పాతబస్తీకి చెందిన వ్యాపారి వేత్త, బిజెపి నాయకులు సంజయ్‌కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో అత్యంత వ

మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న ప్రజా ఏక్తా పార్టీ నాయకులు

ప్రజా ఏక్తా పార్టీ మేనిఫెస్టో విడుదల

గోషామహల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల్లో భాగంగా ప్రజా శ్రేయస్సుకు పంచరత్నాల మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. గురువారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులతో కలిసి పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా రాష్ట్రంలో 119 స్థానాలల్లో ప్రజా ఏక్తాపార్టీ నుంచి అభ్యర్థులను రంగంలోకి దింపుతున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల తోపాటు అగ్రకులాల పేదలకు ఉచితంగా విద్యతోపాటు, ఉచిత వైద్యం, 10 ఎకరాల వరకు పాడిపంటలకు, డైరీఫారం,మహిళా మహారాణుల కింద ప్రతి ఒకరికి రూ.3వేల నుంచి రూ.10 వేల ప్రతినెల అందచేస్తామన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం, నేటి బాలలే, రేపటి పౌరులు నినాదంతో 3 వేల నుంచి రూ. 10 వేల అందచేస్తామన్నారు. ప్రజలు తమ పార్టీని అదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. ఆశీర్వదించండి

-టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, సోనియాగాంధీ నేతృత్వంలోనే అది సాధ్యమైందని, ప్రజలు ఇది గమనించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్,ముషీరాబాద్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని తెలంగాణ ఇచ్చింది, రెండు రాష్ట్రాల నష్టవస్తుందని తెలిసినా ధైర్యంగా తెలంగాణను ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తెస్తే రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో కుటుంబ పాలనలో లక్షల కోట్లు కూడబెట్టుకుని దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు విసిగివేసారి పోయారని, ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూసే రోజు దగ్గరపడిందని, ప్రజలందరు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు రెండు మిత్రపక్షాలేనని, బిజెపి దయాదాక్షిణ్యాలతోనే సిఎం కుమార్తె కవితను లిక్కర్ స్కాం నుంచి కాపాడుకున్నాడని ఎద్దేవాచేశారు. సిలిండర్ తగ్గింపు, రాజీవ్‌ఆరోగ్యశ్రీ అమలు, చేయూత కింద ఫించన్ పంపు, రైతులకు పెట్టుబడి సాయం పెంపు, మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు సాయం చేయూత కార్యక్రమాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు.

తెలంగాణ సంగీత హారతి

చిక్కడపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మనీషా కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహణలో 28న స్వతంత్ర భారతికి తెలంగాణ సంగీతహారతి' పేరుతో దుబాయిలో గాన విభారి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాపూశాస్త్రి వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సినీనటులు సాయికిరణ్ నిర్వహించారు. దివ్యకాంతి, ప్రశాంతి, శ్వేత, ప్రగతి, మల్లేష్, శశిధర్‌లు గాన విభావరి, చిన్నారి నైశిత నృత్యంలో పాలుపంచుకుంటారు. నటుడు సాయికిరణ్, వ్యాపారవేత్త రామ్‌కుమార్, రామచందర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారి టిఆర్‌కె.రావుతో పాటు విష్ణుప్రసాద్, డబ్బింగ్ కళాకారుడు ఆర్‌సిఎం.రాజు, జ్యోతిష్కుడు బుట్టె వీరభద్రదైవజ్ఞ, సత్యం, తిరుపతి, కార్యక్రమం కన్వీనర్ శ్రీనివాస్ పాల్తిలకు సత్కారం ఉంటుందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపరులను అరెస్టు చేయాలి

సైఫాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన సిఎం కెసిఆర్, నాటి ఇరిగేషన్ శాఖ మంత్రి, ప్రభుత్వ కార్యదర్శులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల మీద కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ కమిటి రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్రిడ్జి కుంగిపోయిందని, త్వరల కుప్పకూలిపోవడానికి సిద్ధంగా ఉందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంల వేల కోట్ల రూపాయల ప్రజా ధనం అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ స్కామ్‌పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో రాష్ట్రపతి న్యాయ విచారణ జరిపించాలని కోరారు. కళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులలో కెసిఆర్ కుటుంబం లక్ష కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావం 17 వేల కోట్ల రూపాయల మిగుల బడ్జెట్‌తో అవిర్భవించిందని, కెసిఆర్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ఖజానా ఖాళీ అయిందని, కెసిఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయలు స్వీస్ బ్యాంక్‌లో దాచుకున్నారని కృష్ణస్వరూప్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఇంటర్ పోల్‌చే న్యాయవిచారణ జరిపిస్తే వాస్తవాలు భయటకు వస్తాయని, కెసిఆర్ అక్రమ సంపాదనలో కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, బిజెపి నాయకులకు వాటాలు అందాయని, ఇందుకు ప్రదాన దూతగా కే ంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దూతగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వచ్చే అసంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అంతర్గతంగా ఒప్పందం చేసుకుని ఎన్నికలను ఖరీదైన కార్పోరేట్ వ్యాపారంగా మార్చివేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డవలఫ్‌మెంట్ పథకానికి చెందిన రెండు లక్షల కోట్ల రూపాయలు ఈ పదేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం దోచుకుని ఎన్నికలకు సిద్ధమవుతున్నదని ఆయన ధ్వజమెత్తారు.రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేదవ్రత్, బీరం సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా : మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ గురువారం నాగార్జున నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు, చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలు వివరించారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కారం అందించేలా కాలనీవాసులకు హామి ఇచ్చారు. నియోజకవర్గంలో ఇరత రాష్ట్రాల నుండి ఇక్కడకు వలస వచిచ సెటిల్ అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ కెవిస్ మౌళి, కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు సత్యవతి, కాలనీ వాసులు, డివిజన్ నాయకులు మధుయాదవ్, సంతోష్‌గౌడ్, ఫయాజ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

అద్దె ఎంతైనా సరే ..లొకేషన్ అదిరిపోవాలి

- పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు నేతల తిప్పలు
- ఖాళీ జాగాలను గుర్తించేందుకు ప్రత్యేక టీంల ఏర్పాటు
- 1-2నెలలపాటు అద్దెకు అడ్వాన్సులు చెల్లింపు

బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్

హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:

ఖాళీజాగా కనిపిస్తే చాలు పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు పోటీపడుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నియోజక వర్గాల్లో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు అద్దె భవనాలు వెతుకుతున్నారు. పలు నియోజకవర్గాల్లో కొంత మంది అభ్యర్థులు తమ సొంతస్థలాలు, పార్టీకి చెందిన నేతల స్థలాలను ఒకటిరెండు నెలలు అద్దెకు తీసుకుంటూ రాత్రికి రాత్రే కార్యాలయాలు ప్రారంబిస్తున్నారు.శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్‌బినగర్, రాజేంద్రనగర్, ఉప్పల్‌తోపాటు పలు నియోజకవర్గాల్లో ఖాళీ స్థలాల్లో పార్టీల కార్యాలయాలు ప్రారంభిస్తూ అక్కడ నుంచి రోజువారీ ప్రచార కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పోటీ తీవ్రంగా ఉండే నియోజవకవర్గాల్లో అద్దె ఎంతైనా చెల్లిస్తాం.లోకేషన్ అదిరిపోవాలంటూ ముఖ్యనేతలు కార్యకర్తలకు సూచిస్తున్నారు. ప్రజల రద్దీ ఎక్కువగా ఉండేప్రాంతాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే ప్రచారంతోపాటు నిత్యం ప్రజల్లో ఉండే అవకాశాలుంటాయని పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు.

రాత్రికి రాత్రే రంగులేస్తున్నారు ..

పార్టీకార్యాలయాల ఏర్పాటుతోపాటు అద్దెభవనాలకు అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. రాత్రికి రాత్రే పార్టీ కార్యాలయాలకు రంగులేస్తూ పార్టీ జెండాలు పాతేస్తున్నారు. స్థానికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్టీ ఆఫీసులు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాల ఏర్పాటు బాధ్యతలను ముఖ్యనేతలకు అప్పగించడంతోపాటు ప్రత్యేక టీంలను కేటాయించారు. శివారు ప్రాంతాల్లో అధికంగా ఖాళీస్థలాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ జెండాలు పెడుతున్నారు.

ప్రత్యేక అలంకరణాలు..

పార్టీకార్యాలయాలు ప్రత్యేకంగా అలంకరించడంతోపాటు ఓటర్లను ఆకట్టుకునేల కార్యాలయం ముందు ద్వారాలను తీర్చిదిద్దుతున్నారు. పార్టీ కార్యాలయాల్లో మంచినీటిసౌకర్యం, కుర్చీలతోపాటు అన్ని సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కార్యాలయాల్లో 24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక నాయకులతో పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తూ ఎన్నికలు పూర్తయ్యే వరకు నిర్వహణ బాధ్యత వారికి అప్పగిస్తున్నారు.

బిఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ ప్రభాకర్

ధర్నాచౌక్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ, ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం ముషీరాబాద్‌లోని కౌశిష్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశానికి వారు హాజరై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రభాకర్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ముఠా గోపాల్‌ను భారీ మెజారిటీతో గెలుస్తున్నారని ఇప్పటికే సర్వేలలో స్పష్టమయిందన్నారు. ప్రతిబస్తీలో ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పథకాలు అందించారని, గల్లీలో ముఠా గోపాల్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టకుండా కేవలం సీఎం పదవిపైనే దృష్టి పెట్టారని, అందుకే తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి చెందలేకపోయిందని గుర్తుచేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని మానిఫెస్టో మన బీఆర్ఎస్ ప్రవేశపెట్టిందని, ఈ మానిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాద్యత కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో దాదాపు లక్ష మందికి ప్రభుత్వ పథకాలను అందించామని తెలిపారు. ముషీరాబాద్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారికి తాను అండగా ఉన్నానని, ప్రజలంతా తనవెంటే ఉన్నారని, రాబోయే ఎన్నికలలో వారే తనను గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ, మాజీ కార్పోరేటర్ ముఠా పద్మా నరేష్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్‌కుమార్, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు మోజెస్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్, శివముదిరాజ్, సోమన్, సురేందర్, మాధవ్, డాక్టర్ విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మకం రసరంజని పరంపర నాటకం

రవీంద్రభారతి, అక్టోబరు 26 ప్రభాతవార్త : మనిషి ఎంత ఎత్తు ఎదిగినా మాతృదేశాన్ని, కన్న తల్లిదండ్రులను, పుట్టిన గ్రామాన్ని మరువరాదన్న సందేశం, అభ్యుదయభావాలకు అద్దంపడుతూ ప్రతీఒక్కరూ అనుసరించాల్సిన, ఆచరించాల్సిన అంశాలతో సందేశాత్మకంగా సాగిన నాటకమే రసరంజని వారి పరంపర. గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 6.30గంటల నుండి శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ గుడివాడ వారి సమర్పణలో కస్తూరి రాజశేఖర్ రచన; ద్వాదశి వెంకట జంద్రశేఖర్ దర్శకత్వంలో రూపొందిన పరంపర నాటకం ప్రదర్శనలో నటీనటులు దేశరాజు చంద్రశేఖరశర్మ-పండిట్ పరమేశ్వరశాస్త్రి, గంజి శోభ-సీతారావమ్మ, సంజయ్ ఆచార్య-కాశ్యప, మంజునాథ్-విశ్వతేజ, విజ్ఞాని-మనోజ, ఆళ్ల జనార్ధన్-శర్మలు ఆయా పాత్రల్లో జీవించి ప్రేక్షకులను ఒప్పించి మెప్పించారు. లీలా మోహన్ పాటలు, సంగీతంలో అలరించి నాటకాన్ని మరింత రక్తికట్టించారు. ఈ నాటక ప్రదర్శనకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి సతీసమేతంగా, ప్రముఖ రంగస్థల నటులు సుబ్బరాయశర్మ, మోహనసేనాపతి, నటరాజ్, అరుణ్, అధికసంఖ్యలో నాటకప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి నాటకాన్ని ఆసాంతం తిలకించి కళాకారులను ప్రోత్సహించారు.

వరంపర నాటకంలోని ఓ దృశ్యం- తిలకిస్తున్న రమణాచారి దంపతులు

సీపీ స్టీఫెన్ రవీంద్రకు పితృ వియోగం

హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త :

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తండ్రి రిటైర్డు ఐపీఎస్ అధికారి రంజిత్ కన్నుమూశారు. ఆయన మృతిపై రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన నేతృత్వంలో తాను పనిచేశానని గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖకు రంజిత్ చేసిన సేవలు విలువైనవన్నారు. ఆయన మృతి పోలీసు వర్గాలకు తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. రంజిత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు సైతం రంజిత్ మృతిపై సంతాపం ప్రకటించారు. ఆయన అంత్య క్రియలు శుక్రవారం నారాయణగూడలో జరగనున్నాయి.

స్టీఫెన్ రవీంద్రను పరామర్శించిన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తండ్రి, మాజీ పోలీసు అధికారి ముత్యాల బెంజమిన్ రంజిత్ బుధవారం మృతి చెందిన విషయం తెలిసింది. జూబ్లీ హిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సిపి స్టీఫెన్ రవీంద్రను కలిసి ముత్యాల బెంజమిన్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని కార్పోరేటర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

రూ. ఐదు లక్షలు సీజ్ చేసిన చార్మినార్ పోలీసులు

చార్మినార్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళి నేపథ్యంలో భాగంగా చార్మినార్ పోలీసులు గురువారం సాయంత్రం కాలీకమాన్‌వద్ద తనిఖీలు చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకపోవటంతో ఓ వ్యాపారి నుంచి ఐదు లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.....

గుజరాత్ రాష్ట్రానికి చెందిన వా ్యపారి హమీద్ ఆరిఫ్(49) ఆసిఫ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో హమీద్ ఆరిఫ్ ద్విచక్ర వాహనంపై కాలీకమాన్ రహదారి మీదుగా వెళుతున్నాడు.అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న చార్మినార్ పోలీసులకు అనుమానం వచ్చి హమీద్ ఆరిఫ్ మకూటి వాహనాన్ని నిలిపి తనిఖీలు చేయగా ఐదు లక్షల రూపాయలు దొరికాయి.వా ్యపారి హమీద్ ఆరిఫ్ వద్ద డబ్బులకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేక పోవటంతో ఐదులక్షల రూపాయలను స్వాధీనం చేసుకుని సీజ్‌చేసి చార్మినార్ నియోజకవర్గం ఎన్నికల అధికారికి అప్పగించామని ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.ఈ సమావేశంలో చార్మినార్ డిఐ బాలస్వామితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్

IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGE AT : SECUNDERABAD
OS No.588 of 2023

BETWEEN:
LAKKAKULA VIJAYA LAXMI & 2 OTHERS ...PLAINTIFFS
AND
1. THE MRO, SECUNDERABAD
2. ALL CONCERNED ...DEFENDANTS

WHEREAS, THE ABOVE PLAINTIFFS FILED A SUIT FOR DECLARATION OF LEGAL HEIRS OF THE DECEASED, LATE SHRI LAKKAKULA MANOJ KUMAR, S/O. LATE SHRI L. VASANTH RAO, R/O. H.NO.4-6-168, PAN BAZAR, SECUNDERABD-500 003 AND THE SAME IS PENDING ADJUDICATION. THE GENERAL PUBLIC ARE HEREBY NOTIFIED THAT ANY BODY HAVING ANY OBJECTION/ INTEREST MAY SUBMIT AT THE BELOW MENTIONED ADDRESS OF THE COUNSEL FOR THE PLAINTIFFS WITHIN 15 DAYS FROM THE DATE OF PUBLICATION OF THIS NOTICE.

G. SRI CHARAN & K. SIDDARTH
ADVOCATES
1-33-173, TRIMULGHERRY, HYD - 15
8179745007 / 7287818237

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
S.O.P. No. 102 OF 2023

Between :-
1) Gajula Srihari, S/o. G.Gangaiah, Aged 64 years, Occ: Retired Pvt. Employee,
2) Smt. Gajula Vijaya Laxmi, W/o. G. Srihari, Aged 54 years, Occ: House Maker, Both the Petitioners are R/o. H.No. 1-9-645/646, Flat No. 201, Vidyanagar, Musheerabad, Hyderabad-44.
...Petitioner No. 1 & 2
AND
1. State of Delaware (Department of Finance) Office of Unlcaimed Property PO Box 8931, Wilmington, DE 19899-8931
2. Morgan Stanley, Global Stock Plan Services, P.O.Box 182616, Columbus OH 43218-2616
3. All Concerned ...Respondents
To,
All Concerned (R3)

Whereas the above named Petitioners have filed the above case against the Respondents herein to issue Succession Certificate in favor of the Petitioners in respect of deceased Late Abhilash Gajula, who died on 20.05.2017, and the same was posted to 21/11/2023. The "ALL CONCERN" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date i.e. 21.11.2023, failing which the above SOP will be heard and determined set Exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- Kethireddy Sreedhar Reddy, A. Srinivasulu, Advocates,
Off: 3-4-526/2, 1st Floor, Anam Building, Barkatpura, Hyderabad-27.
Cell No. 9948490863

BEFORETHE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD
SA.NO. 213 OF 2022

Between:
Sai Balaji Industries rep by its Proprietor T Srinivasarao S/o Sundar Rao aged 50 years Occ: Business R/o LIG 123 APIAC Kushaiguda ECIL Hyderabad
...Applicant
And
1. M/s Suryatronics Pvt Ltd Rep by its Managing Director K V S Prasa S/o K Satyanarayana regd office at 3A/1&3A/2 Phase -1 , IDA Cherlapally , Cherlapally village Ghatesar Mandal Ranga Reddy District
2. M/s RKI Builders private Limited Regd under SSI bearing Ref No 280062206010 at Qrt No 314/2Rt PS Nagar Vijay Nagar colony Hyderabad rep by its Director Sri K Sreedhar Reddy S/o Sri Pichi Reddy aged 47 years R/o 103 SVS Ajitha Towers Road No4/1 Haripuri Colony Kothapet Hyderabad 500 035.
....Defendants

Please take Notice that the Applicant has filed above SA to aggrieved by the impugned sale notice issued by the 1 st Defendant Bank for conducting auction of the immovable property mortgaged by the 3 rd Defendant including the property bearing Plot No 3A/1 and 3A/2 admeasuring 2,555.88 sq yards in Sy No 35 of Mallapur village , Ghatkesar Mandal R R District now and Medchal-Malkajgiri District which is subject matter of OS No. 1165 of 2016 on the file of the learned III Addl District Judge Court RR District filed by the Applicant where in an ad interim injunction was granted in IA No 752 of 2016 dt 27-10-2016 and being extended from time to time which is shown as Item No 11 in the auction notice as illegal, arbitrary, high handed and cannot be justified in the eye of law The said SA is posted to 6-11-2023 for your appearance. There fore, please take notice and appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on 6-11-2023 at 10-30 a.m. as otherwise the case will be heard and decided on merits in your absence.

"BY ORDER OF THE DRT"
M/S. CH SRINIVAS,
M SEETHA DEVI
K SUBBA RAO
Advocates
H.No. 23-75, SBI Colony, Netaji Nagar, Gaddiannaram, Hyderabad-500 060. © 7842446155
Counsel for the Applicant.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ - సరూర్‌నగర్ సర్కిల్-5 GHMC
నిట్ నం.16/EE5/SRNR/GHMC/2023-24, తేది: 26.10.2023
పని పేరు: "AMF & BMF ఎన్నిక పనులు" (3) నం. పనుల కొరకు, అంచనా మొత్తం: రూ.4.10 లక్షలు, బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 30.10.2023 ఉ.11.30 గం., అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం: శ్రీ K. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC, (M): 9989930602. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.eprocurement.telangana.gov.in/ వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC
DIPR.No.8176-PP/CL/Advt/1/2023-24, తేది: 26.10.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR AT RANGAREDDY DIST
DISPUTE NO. 206 OF 2023
M/S RAO BROTHER'S CHIT FUND PRIVATE LIMITED
L.B NAGAR Branch, Hyderabad. ...Disputant
Vs.
Mrs. Bommidala Ashwini & OTHERS ...Opponents
To
1. Mrs. Bommidala Ashwini, W/o B. Sridhar, R/o H.No. 12-8-390/A, Alugaddabavi, Mettuguda, Secunderabad.
2. Mr. Bommidala Sridhar, S/o B. Satyanarayana, R/o H.No. 12-8-390/A, Alugaddabavi, Mettuguda, Secunderabad.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.41,585/- And the same is posted to date: 19-12-2023 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, prashanthnagar, kukatpally, Rangareddy dist at 12.00 am if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on the day the matter will be heard and decided exparty.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT RANGAREDDY DIST
DISPUTE NO. 208 OF 2023
M/S RAO BROTHER'S CHIT FUND PRIVATE LIMITED
L.B NAGAR Branch, Hyderabad. ...Disputant
Vs.
Mrs. Bommidala Ashwini& OTHERS ...Opponents
To
1. Mrs. Bommidala Ashwini, W/o B.Sridhar, R/o H.No. 12-8-390/A, Alugaddabavi, Mettuguda, Secunderabad.
2. Mr. Bommidala Sridhar, S/o B. Satyanarayana, R/o H.No. 12-8-390/A, Alugaddabavi, Mettuguda, Secunderabad.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs.3,00,434/- And the same is posted to date:19-12-2023 for your appearance before the office of deputy registrar of chits/arbitrator, prashanth nagar, kukatpally, Rangareddy dist at 12.00 am if you fail to attend the office of deputy registrar of chit, Arbitrator on the day the matter will be heard and decided exparty.
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RANGAREDDY DIST
DISPUTE NO. 207 OF 2023
M/S RAO BROTHER'S CHIT FUND PRIVATE LIMITED
L.B NAGAR Branch, Hyderabad. ...Disputant
Vs.
Mr. Badri Meenaiah Shashikanth & OTHERS ...Opponents
To
1. Mr. Badri Meenaiah Shashikanth, S/o. Badri Meenaiah, R/o. H.No.10-3-73/10, Fl.No.103, Venkatadri Residency, Teachers colony, East Maredpally, Secunderabad PIN: 500026.
2. Mr. Potharla Kiran Kumar, S/o P. Devi Das,R/o H.No.1-8-220 to 229,Airline Towers, Sindhi Colony, P.G.Road, Secunderabad, PIN: 500003.
3. Mr.Danakondi Janardhan

ఉప్పల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలదే హవా..!

జోరుగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రచారం... అభ్యర్థిని ప్రకటించని బిజెపి..

హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఉప్పల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే కొందరు పార్టీల అభ్యర్థులు ఖరారు కావడం, మరికొన్ని పార్టీ మధ్య ఇంకా పొత్తులకారణంగా అభ్యర్థుల జాబితాలు విడుదల చేయక ముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఉప్పల్ నియోజకవర్గంగా ఏర్పడిన తర్వాత 4వసారి ఎన్నికలు జరుగుతుండడతో పలు పార్టీల అభ్యర్థులు ఇక ప్రచారంపై దృష్టి కేంద్రీకరించారు. ఉప్పల్ నియోజకవర్గంనుంచి మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీనుంచి బండారి రాజిరెడ్డి ఎన్నికకాగా, 2వసారి బిజెపిఅభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విజయం సాధించారు. 2019లో మూడోసారి టిఆర్ఎస్ అభ్యర్థి బేతి సుభాష్‌రెడ్డి విజయం సాధించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గత ఎన్నికల ముందు 4,27,121 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం ప్రకటించిన జాబితా ప్రకారం మొత్తం 510187మంది ఓటర్లున్నారని, వీరిలో 265493 పురుషులు, 244657మంది మహిళలు, 37మంది ఇతరులున్నారని అధికారులు తెలిపారు. ఇదిలాఉండగా నియోజకవర్గంలో ఈ విడత జరిగే ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు మధ్యే పోటీ ఉంటుందని ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డిని ప్రకటించింది. దీంతో ఆయన ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నేతలను పార్టీలో చేర్చుకుని ఆయన ప్రచారంలో దూసుకెళుతున్నారు. మొదటి విడత ఇంటింటి ప్రచారం ముగించుకుని రెండో విడత ప్రచారానికి సన్నదమవుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి మాజీ కార్పొరేటర్ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డిని ప్రకటించారు. అయితే టిక్కెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, కాప్రా నేత సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వైఖరిపై ఎదురుదాడికి దిగారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని వారు బాహాటంగానే ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డిలు చాపకింద నీరులా తమ వర్గం నేతలతో కలిసి ప్రచారంలో దూసుకెళుతున్నారు. బిజెపినుంచి రంగంలో తాజా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్‌ప్రభాకర్ తిరిగి పోటీ చేసే అవకాశముంది. స్థానిక సమస్యలపై, ఈ ప్రాంతం పట్ల పూర్తి అవగాహన ఉంది. అయితే ఈసారి బిజెపి నుంచి కూడా టిక్కెట్ ఆశించే వారి సంఖ్య పెరగడంతో ఇప్పటివరకు బిజెపి టిక్కెట్ ఖరారు కాలేదు. జనసేన పొత్తు కారణంగా టిక్కెట్ వారికి కేటాయించే అవకాశం ఉన్నట్లు ప్రచారం కూడా జరుగుతుంది.

కీలకంగా మారనున్న సెటిలర్ల ఓట్లు... ఉప్పల్ నియోజకవర్గంలో సెటిలర్ల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చర్లపల్లి, కాప్రా, మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సెటిలర్లు అధికంగా ఉన్నారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉండే ఉప్పల్‌లో చిలుకానగర్, రామంతాపూర్ వెంకటరెడ్డినగర్, నాచారం, ఇసిఐఎల్, ఎఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో సెటిలర్లు అధికంగా ఉన్నారు. వీరితో పాటు కొత్తగా ఏర్పాటు అయిన కాలనీలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు అధికంగా ఉన్నారు. స్థానికంగా ఉండే ఓట్లు 40 శాతం ఉండగా, సెటిలర్ల ఓట్లు 60 శాతం ఉంటున్నాయి. వీరిలో తెలంగాణతోపాటు, సీమాంధ్ర ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఉన్నారు. అయితే అభ్యర్థులపై సెటిలర్లు ఓట్లు తీవ్రప్రభావం చూపుతున్నాయి. ధనవంతులు అధికంగా నివసించే హబ్సిగూడ వంటి ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అక్కడి ప్రజలు అసక్తి చూపడం లేదు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గిపోవడమే దీనికి కారణం. హబ్సిగూడ, ఎఎస్‌రావునగర్, ఇసిఐఎల్, కల్యాణపురి తదితర ప్రాంతాల్లో గత అసెంబ్లీ, కార్పొరేషన్ ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నిరుపేదలు అధికంగా నివసించే చిలుకానగర్, పాత ఉప్పల్, వెంకటరెడ్డినగర్, ఒయు బస్తీలు, కాప్రా, మల్లాపూర్, నాచారంలో పోలింగ్ శాతం 48 శాతం కంటే అధికంగా నమోదు అయ్యింది. కొన్ని ప్రాంతాల్లో కేవలం 30 నుంచి 35 శాతం వరకే పోలింగ్ నమోదు కావడం గమన్వార్హం.

పహాడీ దర్గాను అభివృద్ధి చేసిన సబితమ్మకే మద్దతు : ముజావర్లు, ముస్లిం కుటుంబాలు

సబితా ఇంద్రారెడ్డిని కలిసిన పహాడీషరీఫ్ దర్గా ముజావర్లు, తదితరులు

సరూర్‌నగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: వందల సంవత్సరాల చరిత్ర గల పహాడీషరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం అసెంబ్లీ నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికే తమ మద్దతు అని దర్గా ముజావర్లు, స్థానిక మైనారిటీ కుటుంబాలు ప్రకటించాయి. ఈ మేరకు వారు సుల్తాన్‌పూర్‌లోని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల క్యాంపు కార్యాలయానికి తరలివెళ్ళి సబితారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మించి మంచి నీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు షెడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించనందుకు కృతజ్ఞతలు తెలిపి ఆమెకు దర్గా చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే దర్గాను అభివృద్ధి చేసిన సబితారెడ్డికి ఈ ఎన్నికల్లో అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్ సయ్యద్ ఫరీదుద్దీన్, పహాడీవాసులు నాసర్, మిరాజ్‌ఖాన్, సలీం, ఇమ్రాన్‌లతో పాటు అబ్దుల్లా సాది, యూసుఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కే మద్దతు : ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త: సుధీర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ ఉపకులాలఐక్యవేదిక నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందన్నారు. దళితబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ మద్దతు బిఆర్ఎస్‌కు ఓటువేసి సుధీర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌బినగర్‌లో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందని, తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బినగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల సమన్వయ కమిటీ నాయకులు తూర్పాటి చిరంజీవి, అడాల రమేష్, జోగు రాములు, మల్లెపాక యాదగిరి, ఏర్పుల గాలయ్య, గోల్కొండ మైసయ్య, ఏర్పుల యాదయ్య, గంగం శివశంకర్, రాజేందర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్

రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న సాగర్‌రెడ్డి, రాహుల్‌గౌడ్ తదితరులు

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న జిన్నారం విట్టల్‌రెడ్డి తదితరులు

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ప్రవీణ్‌కుమార్, శ్రీశైలంయాదవ్

హైదరాబాద్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందకుండా ఎలక్షన్ కమిషన్‌కి కాంగ్రెస్ పార్టీ పిర్యాదు చేయడం అన్యాయమని కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జివి.సాగర్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విధానాన్ని నిరసిస్తూ గురువారం కొత్తపేట డివిజన్ మారుతినగర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు రాగిరి ఉదయ్‌గౌడ్, మహేష్‌రెడ్డి, తాళ్ల శ్రీశైలంగౌడ్, జోగు రాములు, దీప్‌లాల్, కొమ్ము బాబు, రూపాసింగ్, విజయగౌడ్, పద్మ. గాలయ్య, బాలాజీ, ఆంజనేయులు, ఇటుకల యాదగిరి, మోయిన్‌పాషా, నాగేష్, రూసి, మహేష్, కొమ్ము సాయి,శశి పాల్గొన్నారు.

పథకాలను అడ్డుకోవడం అవివేకం: జిన్నారం.. సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం అవివేకమని చైతన్యపురిడివిజన్ మాజీకార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపథకాలను కాంగ్రెస్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ చైతన్యపురి చౌరస్తాలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీకౌన్సిలర్ తులసీదాస్, పవన్, గట్టు శీను, రమణారెడ్డి, వీరన్న, కిషన్, సంతోష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్.... ప్రజాపథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని గడ్డి అన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ భారాస ఆధ్వర్యంలో పిఅండ్ టీ కాలనీ చౌరస్తావద్ద రాహుల్, రేవంత్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, రమణరెడ్డి, రవీందర్‌రెడ్డి, సన్నీయాదవ్, ప్రదీప్‌గౌడ్, విక్కీగౌడ్, వాణి, పద్మ, ఉమ, హసీనా, వరలక్ష్మి పాల్గొన్నారు.

సబితారెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలని నాదర్‌గుల్ బిఆర్ఎస్ తీర్మాణం

సరూర్‌నగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు తీర్మాణం చేశారు. గురువారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ శ్రేణులు ఎన్నికలపై చర్చించారు. అనంతరం వారు సబితారెడ్డికి భారీ మెజార్టీ సాధించి పెడతామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డి, పన్నాల కృష్ణారెడ్డి, బొడ్రమోని శ్రీరాములు ముదిరాజ్, అంకంగారి కుమార్‌గౌడ్, ఇంద్రపల్లి యాదగిరి, యెల్చల రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి : హోంమంత్రి

హోంమంత్రిని సన్మానిస్తున్న వంజరి ప్రవీణ్‌కుమార్ తదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్రహోంమంత్రి మహమూద్‌అలీ పేర్కొన్నారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంజరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం పలు పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు.

మోసపూరిత హామీలతో వచ్చే అభ్యర్థులను నిలదీయాలి: పురుషోత్తం

మహిళలతో సమావేశమైన ఎస్‌పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం

సరూర్‌నగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: ఈ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో మభ్యపెడుతూ ప్రచారానికి వచ్చే స్వార్థ రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులను నిలదీయాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొడ్రమోని పురుషోత్తం పిలుపునిచ్చారు. బాలాపూర్ మండలం కుర్మల్‌గూడలోని ఎస్‌పిఐ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టే హామీలతో అభ్యర్థులు వస్తారనీ ఈ నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులై నిలదీయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల ఝాన్సీ, ఆర్.రామచంద్రం, మారం రామస్వామి, ఎస్‌కె ఆదాం, పాండు నాయక్, సుజాత, భాను ప్రసాద్, మీన, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను నిలిపి వేయాలని అనడం దారుణం : నల్ల రఘుమారెడ్డి

రాహుల్‌గాంధి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

సైదాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త: తెలంగాణాలో ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ చంపాపేట డివిజన్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ చౌరస్తాలో రాహుల్‌గాంధి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్‌పార్టీ ఫిర్యాదుచేయడం అర్థరహితమన్నారు. ఇలాంటి చర్యలవల్ల పేదప్రజలు ఇబ్బందులకు గురవుతారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేష్‌గౌడ్, ముదుపు రాజిరెడ్డి, శాగ రోజారెడ్డి, వసంతరెడ్డి, ఉమా మహేశ్వర్, తలారి సత్యప్రకాష్, జంగయ్య, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడలో... లింగోజిగూడ డివిజన్ లిబర్టీ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధి దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పథకాలను ఆపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, పగిడిమర్రి తిలక్‌రావు, నర్రె శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కురుమనగర్‌లో ఎం.రజితరెడ్డి ప్రచారం

ఉప్పల్ కురుమనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రజితరెడ్డి తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ కురుమనగర్, లక్ష్మినరసింహకాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కురుమనగర్, లక్ష్మినరసింహాకాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలపై ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో విస్తృత్తంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, బోరంపేట కృష్ణ, ఈగ అంజయ్య, లింగంపల్లి రామకృష్ణ, బి.రఘునాద్‌రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, గొరిగె మహేష్, సుధాకర్, భాస్కర్, రవీందర్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, రేణుక, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలి : బీఆర్ఎస్

రాహుల్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హయత్‌నగర్, అక్టోబరు 26 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ హయత్‌నగర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ పక్కరాష్ట్రం కర్ణాటకలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారని, తెలంగాణలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేపట్టిన పథకాలు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు అనుసరిస్తున్నాయని వివరించారు. సాగు, తాగునీరు, ఫించన్లు, పారిశ్రామిక అభివృద్ధి, విద్యా, వైద్య రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ సాగర్, స్కైలాబ్, శ్రావణ్, మల్లీశ్వరి, గంగానినగేష్, యానాల కృష్ణారెడ్డి, తొండవెంకటేష్ పాల్గొన్నారు.

అరుంధతి ఆసుపత్రి ద్వారా ప్రజలకు భరోసా

నేరేడ్‌మెట్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా మర్రి అరుంధతిఆసుపత్రిలో ఎంతో మంది పేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది. ఈ ఆసుపత్రిలో సుమారు 9వేలకు పైగా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి జర్నలిస్టు ప్రియాంక అనారోగ్యం కారణంతో అరుంధతి ఆసుపత్రిలో మయోమెట్రి మా శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ఇదే శస్థ్ర చికిత్స కోసం ఇతర ఆసుపత్రుల్లో సుమారు 1లక్ష 50వేలను అడిగినట్లు తెలిపారు. మర్రి అరుంధతి ఆసుపత్రి సహకారంతో తనకు ఉచితంగా చికిత్స చేసినట్లు తెలిపారు.

పండుగలు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న శంకర్‌ముదిరాజ్ తదితరులు



పూజలు నిర్వహిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, నర్సింగ్ తదితరులు

మలక్‌పేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : పండుగలు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఓల్డ్ మలక్‌పేట పోచమ్మ దేవాలయ ప్రతినిధి పి.టి. శంకర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహంవద్ద శ్రీధర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రాత్రి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, హరీష్‌భాయ్, నరేందర్‌ముదిరాజ్, ప్రవీణ్‌కుమార్, అశోక్‌కుమార్, టిల్లుసింగ్, వెంకటేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పగిళ్ల నర్సింగ్ ఆధ్వర్యంలో... శంకర్‌నగర్‌లో పగిళ్ల నర్సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ఊరేగింపు సందర్భంగా కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతి ఓటరు సహకరించాలని డీసిపి గిరిధర్ పేర్కొన్నారు. గురువారం నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు ప్రశాంతమైన వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమంగళి ఫంక్షన్‌హాల్ నుండి దీన్‌దయాల్‌నగర్ కమ్యూనిటీహాల్ వరకు పోలీసు సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి రవీందర్, కేంద్రబలగాల సిబ్బంది పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలి : బిఎల్ఆర్

మాట్లాడుతున్న బిఎల్ఆర్, చిత్రంలో కార్పొరేటర్లు పన్నాల, శాంతిశేఖర్

నాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త: పని చేసే ప్రభుత్వానికి అండగా నిలువాలని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో బిఎల్ఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. తనను గెలిపిస్తే ఐదేళ్లపాటు సేవకుడిగా ఉంటానని హామి నిచ్చారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 25 యేళ్లుగా కాంగ్రెస్‌లో సైనికుడిలా పనిచేసిన తనకు ప్రాధాన్యతనివ్వలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడనై బీఆర్ఎస్‌లోకి వచ్చానన్నారు. బిఎల్ఆర్ గెలుపుకోసం అందరు కలిసికట్టుగా ఒక కుటుం బంలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10 డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ఉద్యమనాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్లౌడ్ కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన

సరూర్‌నగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం క్లౌడ్ కంప్యూటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లౌడ్ కంప్యూటింగ్, అందులోని రకాలు, సర్వీసు రకాలు, కంప్యూటర్ లాంగ్వేజి, బ్యాంకింగ్ రంగంలో సెక్యూరిటీ, డిజిటల్ సిగ్నేచర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌పై కమ